క్లుప్తంగా

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నగదు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని 46వ వార్డుకు చెందిన బంటు సైదమ్మ భ భర్త సత్య నారాయణ పక్షవాతంతో కొంత కాలంగా ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా ఇటీవల కాలంలో బంటు సైదమ్మ కాలు కూడా విరిగింది. దీంతో మరింత ఇబ్బంది కావడంతో స్పందించిన కాంగ్రెస్ నాయకులు ఆ బాధిత కుటుంబానికి రూ.10వేలను ఆర్థిక సాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో బొప్పాని నగేష్, బంటు అంజి, శ్రీకాంత్, భూక్యా రమేష్, బంటు రాంబాబు, శివ, రమేష్‌కుమార్, శివ, రమేష్, సైదులు తదితరులున్నారు.

దివ్యాంగుల బస్‌పాస్ శిబిరం ప్రారంభం



దివ్యాంగులకు బస్‌పాస్ అందజేస్తున్న డీఎం

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్‌లో ఎంఎస్ వాణి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన దివ్యాంగుల బస్‌పాస్ శిబిరాన్ని ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్ ప్రారంభించి మాట్లాడారు. ఉచిత బస్‌పాస్‌లను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ డిపో మేనేజర్ సంధ్యారాణి, ఎంఎస్ వాణి సేవా ట్రస్ట్ నిర్వాహకులు ఎంఎస్ వాణిరాజేంద్ర, ఎడీబీ బ్యాంకు ఆఫీసర్ సాయిరాంలతో పాటు ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడిగా నాగరాజు



నాగరాజుకు నియామక పత్రం అందజేస్తున్న జైవీర్‌రెడ్డి

గుర్రంపోడు : మండల కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడిగా కొప్పోలు గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకుడు కొత్త నాగరాజును నియమితులయ్యారు. శనివారం మండల పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్వర్‌రెడ్డి, రాధాకృష్ణ పంతులు, జాలచినసత్తయ్య యాదవ్, యాదగిరిగౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు



ఏర్పాట్లు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్, తదితరులు

దేవరకొండ : దసరా ఉత్సవాలకు సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని రావణ దహన కార్యక్రమాన్ని పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు వద్ద గల బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు ఆ కమిటీ సభ్యులు తెలిపారు. ఇందుకు సంబంధించి మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా ఉత్స కమిటీ సభ్యులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్ వెంట పగిడిమర్రి రఘురాములు, నక్క వెంకటేశ్‌యాదవ్, శిరందాసు కృష్ణయ్య, నేతాళ్ల వెంకటేశ్, జింకల లింగయ్య తదితరులున్నారు.

సీపీఎం టికెట్ బీసీలకు ఇవ్వాలని జూలకంటికి లేఖ

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ నియోజకవర్గంలో సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా బీసీకి టికెట్ కేటాయించాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి శనివారం బహిరంగ లేఖ రాశారు. సీపీఎం అంటేనే బడుగు, బలహీన వర్గాల పార్టీ అని, అత్యధికంగా నియోజకవర్గంలో బీసీలు ఉన్నందునా బీసీలకు టికెట్ కేటాయించాలని పేర్కొన్నారు. సీపీఎం మిర్యాలగూడ సీటును బీసీలకు ఇచ్చి అసలైన కమ్యూనిస్టు పార్టీగా ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బంటు వెంకటేశ్వర్లు, యాదవ్, సాయిరాం, మల్లికార్జున్ పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరువలేనివి

మిర్యాలగూడ : ప్రజారక్షణ కోసం పాటుపడి ఉగ్రదాడుల్లో మృతిచెందిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి అన్నారు. శనివారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలో పోలీసులు ర్యాలీ నిర్వహించి అనంతరం అమరవీరుల స్థూపం వద్ద అమరుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఈ వారం రోజులు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహించి పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించి పోలీస్ స్టేషన్ విధులు, పోలీసులు ఉపయోగించే ఆయుధాల పనితీరుపై వివరిస్తామన్నారు. అదేవిధంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐలు రాఘవేందర్, నరసింహారావు, సత్యనారాయణ, ట్రాఫిక్ ఎస్ఐ మోహన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దవూర : పోలీసు అమరవీరుల త్యాగాలు మరవలేనివని ఎస్ఐ అజ్మీరా రమేష్ అన్నారు. శనివారం పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో అమరుల చిత్రపటం వద్ద నివాళులర్పించారు. మండల కేంద్రంలోని జడ్చర్ల–కోదాడ జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్‌రెడ్డి, ఆనందయోగి, కిషన్, కోటయ్య, రాజు, రవి పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునాగర్) : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల చిత్రపటానికి ఎస్ఐ సురేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. విధినిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసుల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

నిడమనూరు : పోలీసు అమరవీరుల త్యాగాల వెలకట్టలేనివని ఎస్ఐ గోపాల్‌రావు శనివారం అన్నారు. నక్సల్స్ పేల్చిన మందుపాతర పేలుడుకు మండల కేంద్రానికి చెందిన ఉన్నం చెన్నకేశవులు ప్రాణత్యాగం చేశాడన్నారు. పోలీసు అమరవీరులు దినోత్సవం సందర్భంగా చెన్నకేశవులు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు జోజి, రమేష్, ఈశ్వరప్రసాద్, కేఎస్ఎన్ రాజు,పీఏసీఎస్ డైరెక్టర్ జానయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రమేష్, సత్యం, అప్పారావు, శ్రీను, లలితమ్మ పాల్గొన్నారు.

దేవరకొండ : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం దేవరకొండ పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీసులు అమరవీరులకు నివాళులర్పించారు. విధి నిర్వాహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరులను వారు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సతీష్, వెంకటయ్య, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు మరువలేనివని ఎస్ఐ వీర శేఖర్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పోలీసు అమర వీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్: పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రాత్రి నందికొండలోని పైలాన్‌కాలనీలో సాగర్ సర్కిల్ సీఐ బీసన్న నేతృత్వంలో పైలాన్ ఫిల్లర్‌నుండి బస్టాండు వరకు బ్యానర్‌తో పట్టుకోని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురబి సంపత్‌గౌడ్, విజయ్, ఎఎస్ఐ పుల్లయ్య, ఎస్‌పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ : పోలీసు అమరవీరుల చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీఎస్పీ, సిబ్బంది



దేవరకొండ : పోలీసు అమరవీరుల ఫ్లెక్సీ వద్ద నివాళులర్పిస్తున్న పోలీసులు



తిరుమలగిరి : పోలీస్ స్టేషన్‌లో..



నిడమనూరు : ఉన్నం చెన్న కేశవులు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్ఐ గోపాల్‌రావు



త్రిపురారం : పోలీసు అమరవీరుల చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్ఐ, సిబ్బంది

పులిచర్ల మండలం ఏర్పాటు చేయాలని మంత్రులకు వినతి

పెద్దవూర : మండలంలోని పులిచర్ల గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావులకు హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో మండల సాధన సమితి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దేవసాని శ్రీనివాస్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ మండలంలోని పెద్దవూర, పీఏపల్లి మండలాలకు చెందిన 12 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అఖిల పక్ష నాయకులు ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు తెలిపారు. మండలానికి కావాల్సిన అన్ని మౌలిక వసతులు పులిచర్ల గ్రామంలో ఉన్నాయని పేర్కొన్నారు. పులిచర్లను మండలంగా ఏర్పాటు చేయాలని పెద్దవూర, పీఏపల్లి మండలాలకు చెందిన 13 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవంగా తీర్మాణం చేశాయని, 289 రోజులుగా ఇదే విషయాన్ని ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారుల వద్దకు వెళ్లి విన్నవించామని పేర్కొన్నారు. పులిచర్లను మండలంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఇప్పటివరకు తమ దృష్టికి రాలేదని, తప్పనిసరిగా ఏర్పాటు చేస్తామని మంత్రులు హామీ ఇచ్చినట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్ మండల అధ్యక్షుడు గజ్జెల లింగారెడ్డి, నాయకులు వాసుదేవుల సత్యనారాయణరెడ్డి, జటావత్ రవినాయక్ పాల్గొన్నారు.



మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

దేవరకొండలో మళ్లీ గెలిచేది బీఆర్ఎస్సే

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

పెద్దఅడిశర్లపల్లి : రానున్న ఎన్నికల్లో దేవరకొండలో మళ్లీ గెలిచేది బీఆర్ఎస్సే అని దేవరకొండ ఎమ్మెల్యే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం గుడిపల్లి మండంలోని కోదండాపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి మాట్లాడారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోని చూసి ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అయిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బిల్యానాయక్, ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, వల్లపురెడ్డి, అంజిరెడ్డి, టీవీఎన్‌రెడ్డి, ఏడుకొండల్‌యాదవ్, సర్వయ్యయాదవ్, ముత్యంరావు, శ్రీకాంత్ యాదవ్, శీలం శేఖర్‌రెడ్డి, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని గొడుకొండ్ల గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన వంద మంది కార్యకర్తలు శనివారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, రాజవర్ధన్‌రెడ్డి, అంజయ్యకుమార్, అశోక్ పాల్గొన్నారు.



పెద్దఅడిశర్ల పల్లి : వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

పెద్దఅడిశర్లపల్లి : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయమని మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. శనివారం గుడిపల్లి మండలంలోని చిల్కమర్రి గ్రామపంచాయతీకి చెందిన సుమారు 100 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ అలుగుబెల్లి శోభారాణి ఏవీరెడ్డి, దూదిపాల రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ తుక్కుగూడలో సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. పార్టీలో చేరిన వారిలో దూదిపాల రాజేందర్‌రెడ్డి, లోకసాని శ్రీనివాస్‌రెడ్డి, భూతం సుధాకర్, నీలం శ్రీనివాస్, తిర్మల్, మారేపల్లి అంజయ్య, ఇరిగి నాగర్జున్, మహేష్, ఆదాసు రమేష్, మురళి, శేఖర్ లున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ అలుగుబెల్లి శోభారాణీఏవిరెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వీరబోయిన యల్లయ్య, సర్పంచ్ కేతావత్ విజయలక్ష్మిమూనా, వేణుధర్‌రెడ్డి, బోడ్యానాయక్, సతీష్‌రెడ్డి, వడ్లపల్లి చంద్రారెడ్డి, మధుసూధన్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, ధర్మారెడ్డి, బాలకృష్ణ, ఆమటి శివ పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే బాలునాయక్

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

గుర్రంపోడు : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని సాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి జైవీర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలో పార్టీ కార్యాలయంలో మునీంఖాన్‌గూడెంకు చెందిన మేక మల్లారెడ్డి, అలుగుపల్లి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో 40మంది కార్యకర్తలు, నాయకులు, మండలంలోని బొల్లారం, మొండికానిగూడెం గ్రామాలకు చెందిన 500మంది బీఆర్ఎస్ కార్యకర్తలు పార్టీలో చేరగా వారికి జైవీర్‌రెడ్డి కండువాలు కప్పి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గట్టుపల్లి నిర్మలామణిపాల్‌రెడ్డి, ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గాలి సరితరవికుమార్, కంచర్ల విజయేందర్‌రెడ్డి, నర్సింహారావు, జగదీశ్వర్‌రెడ్డి, రాధాకృష్ణ, యాదగిరి, నగేష్, సత్తయ్య, మణిపాల్‌రెడ్డి, వెంకన్న, మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్, బైరెడ్డి విజయ్‌కుమార్, మాశిన చినవెంకట్‌రెడ్డి, కృష్ణయ్య, పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : నియోజకవర్గంలో గిరిజన పాదయాత్రతో అశేష ప్రజాభిమానం పొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి గెలుపు ఖాయమని నందికొండ మున్సిపాలిటీ పదో వార్డు కౌన్సిలర్ తిరుమలకొండ మోహన్‌రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం పైలాన్‌కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓర్సునర్సింహారావు, టి.వెంకటేశ్వర్లు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జానారెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గానికి చేసిన సేవలు ప్రజలు మరువలేవన్నారు. ఈ సమావేశంలో దేరంగుల కృష్ణ,నారాయణ, మల్లకాంతం, సీతయ్య, రాము, మునిందర్ పాల్గొన్నారు.



గుర్రంపోడు : జైవీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న బీఆర్ఎస్ నాయకులు

మద్దతు ధర పొందాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని ఏపీఎం లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సబ్‌మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి మద్దతు ధర 2203, బీ గ్రేడ్ ధాన్యానికి మద్దతు ధర రూ. 2183 కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ జానకిరాములు, మొగులమ్మ, వీరమ్మ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం

సమన్వయంతో పనిచేయాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్ అన్నారు. శనివారం ఎంపీపీ భగవాన్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలో ఉన్న ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని శాఖ అధికారులు పూర్తి నివేదికతో రావాల్సి ఉన్నా అది ఎక్కడా కనిపించలేదు.మండలంలో ఉన్న 34 మంది సర్పంచులకు నలుగురు మాత్రమే హాజరయ్యారు. కోరం కోసం ఎంపీటీసీలను బ్రతిమిలాడి పిలిపించుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. పూర్తి నివేదికతో సకాలంలో హాజరు కావాల్సిన మండల స్థాయి అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తూ వారి కింది స్థాయి సిబ్బంది పింపిస్తూ చేతులు దులుపుకుంటున్నారు. సుదీర్ఘంగా ప్రజా సమస్యలపై చర్చించాల్సిన సర్వసభ్య సమావేశం సుమారు ఇరవై నిమిషాల్లోనే ముగియడం గమనార్హం. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, ఎంపీడీఓ ఖాజాఅస్గర్‌అలీ, ఎంపీఓ పద్మ, పీఆర్ ఏఈ సైదులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రదీప్‌రెడ్డి, ఎంఈఓ తరి రాము, సర్పంచ్‌లు పాపిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ భగవాన్ నాయక్

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం



తిరుమలగిరి : గర్కనట్‌తండాలో కేంద్ర ప్రథకాలపై ప్రచారం చేస్తున్న నివేదితారెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంకణాల నివేదితారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గర్కనట్‌తండాలో 'ఇంటింటికి బీజేపీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నివేదితారెడ్డి మాట్లాడుతూ అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపీ మండల అధ్యక్షుడు పాండు నాయక్, నాయకులు వీరాసింగ్, రంగా నాయక్, సూర్య, ఏడుకొండలు, నీలా తదితరులు పాల్గొన్నారు.

24న విజయదశమి శోభాయాత్ర

నల్లగొండ టౌన్ : విజయ దశమి శోభాయాత్ర ఈ నెల 24న శేర్‌బంగ్లాలోని పాత ఆర్యసమాజ్ నుంచి రామగిరి ఆర్యసమాజ్ వరకు సాగుతుందని శోభాయాత్ర నాయకుడు కేశబోయిన శంకర్‌ముదిరాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తొలుత 23న నిర్వహించాలని నిర్ణయించినప్పటికీ దసరా పండుగను 24న జరుపుకోవాలని వేద పండితులు సూచించినందున 24న శోభాయాత్రను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

టీబీ రహిత మండలంగా మార్చేందుకు కృషి

మర్రిగూడ: టీబీ రహిత మండలంగా మార్చేందుకు తమ వంతుగా కృషి చేస్తున్నామని టీబీ, లెప్రసీ నోడల్ అధికారి జె.ప్రేమ్‌కుమార్ అన్నారు. శనివారం అజ్జిలాపురం, తూర్పుతండా గ్రామాల్లో ఏసీఎఫ్ క్యాంపు నిర్వహించారు. త గు జాగ్రత్తలు తీసుకుంటూ సూచనలు పాటించాలన్నారు.

అధికారుల తీరుపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం

రామగిరి(నల్లగొండ): ప్రభుత్వ అధికారుల తీరుపై ప్రజాప్రతినిధులు అగ్రహం వ్యక్తం చేశారు. శనివారం తిప్పర్తి ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మి అధక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. విద్యుత్ ఏఈకి ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదని జొన్నలగడ్డలగూడెం సర్పంచ్ వెంకట్రామిరెడ్డి సభలో మండిపడ్డారు. యాపలగూడెంలో విద్యుత్ స్తంభం కొరత ఉందని సర్పంచ్ పిచ్చిరెడ్డి అధికారులను కోరారు. రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ముత్తినేని శ్యాంసుందర్ మాట్లాడుతూ రామలింగాలగూడెంలో రెండు వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు 25 కేవీ చోరీకి గురై రెండు సంవత్సరాలు గడుస్తోందని అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పజ్జూరు సర్పంచ్ ఎస్‌కె.మోయిజ్ మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో మిషన్ భగీరథ నీరు రావడం లేదన్నారు. అనంతరం జెడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అందిస్తున్న అల్పాహారం వివరాలు ప్రతి పాఠశాలలో పట్టికలో పొందుపర్చాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు.విద్యుత్ లైన్‌మెన్లు ఎవరూ కూడా అందుబాటులో ఉండడం లేదన్నారు. సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ పాశం సంపత్‌రెడ్డి, ఎంపీడీఓ మహేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఏనుగు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యేల పరామర్శ

మిర్యాలగూడ : పట్టణంలోని బంగారుగడ్డకు చెందిన బైరోజు మల్లీశ్వరి అనారోగ్యంతో శనివారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మల్లీశ్వరి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ, కౌన్సిలర్ చైతన్య ఉన్నారు.

త్రిపురారం : మండలంలోని అల్వాలపాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త వస్త్రాం నాయక్ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో మండల నాయకులతో సమాచారం తెలుసుకున్న నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్ అల్వాలపాడ్‌లో వస్త్రాం నాయక్ ఇంటికి వచ్చి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, మర్ల చంద్రారెడ్డి, సర్పంచ్ రామయ్య, శ్రవన్ కుమార్ పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని అల్వాల గ్రామానికి చెందిన కట్టెబోయిన వెంకటయ్య శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నోముల భగత్ శనివారం అల్వాల గ్రామానికి వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ మరియమ్మరవి, గ్రామశాఖ అధ్యక్షుడు నల్లబోతు శంకర్, ఉపాధ్యక్షుడు నాగరాజు, కృష్ణయ్య, చంటి, నాగరాజు పాల్గొన్నారు.

ప్రైవేట్ టీచర్లకు సముచిత స్థానం కల్పించాలి

కొండమల్లేపల్లి : ప్రైవేట్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు రాజకీయ పార్టీలు రాబోయే రోజుల్లో అమలు చేసే పథకాల అమలు విషయంలో సముచిత స్థానం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజినాయక్ కోరారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ ఉపాధ్యాయులకు సంక్షేమ పథకాల విషయంలో తగిన ప్రాధాన్యం కల్పించేలా మేనిఫెస్టోలో పొందుపర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాయకులు కర్ణకంటి కిరణ్, రమావత్ రామునాయక్, అనిల్ పాల్గొన్నారు.


స్ట్రాంగ్ రూమ్‌కు చేరుకున్న ఈవీఎంలు

మిర్యాలగూడ : మిర్యాలగూడ నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికలకు ఈవీఎంలు, వీవీ ప్యాట్లు శనివారం సాయంత్రం మిర్యాలగూడకు చేరుకున్నాయి. 368 వీవీ ప్యాట్లు, 328 సీయు, బీయూ ప్యాట్లు చేరుకున్నాయని రిటర్నింగ్ అధికారి చెన్నయ్య తెలిపారు. పోలింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చేందుకు అదనంగా 15సెట్లు వచ్చాయని తెలిపారు. ఆయా రాజకీయ పార్టీల సమక్షంలో కట్టుదిట్టమైన కేంద్ర బలగాల బందోబస్తు నిర్వహిస్తూ స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచినట్లు తెలిపారు. ఈవీఎం మిషన్లు పోలింగ్ నిర్వహించే రోజు పోటీ చేసే అభ్యర్థులు , ప్రతినిధుల సమక్షంలో సీల్ తొలగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు హరిబాబు, జమీరొద్దిన్, సీఐ రాఘవేందర్, డీఐ బాలాజీనాయక్, ఎలక్షన్ డీటీ కల్పన, ఆర్ఐ శ్యాం సుందర్, సత్యనారాయణ, హాజీ పాల్గొన్నారు.



ఈవీఎం, వీవీప్యాట్‌లను స్ట్రాంగ్‌లో భద్రపరిచి సీజ్ చేసిన అధికారులు

కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు



పెద్దవూర: రూ. 10 లక్షల కరెన్సీతో లక్ష్మీదేవి అలంకరణలో అమ్మవారు



మిర్యాలగూడ టౌన్ : కుంకుమార్చనలు చేస్తున్న మహిళలు



దేవరకొండ: వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో గాయత్రి దేవిగా అమ్మవారు



పెద్దవూర : చలకుర్తిలో పూజలు చేస్తున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి



తిపురారం : రామాలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి



కొండమల్లేపల్లి : లలితా దేవిగా అలంకరణ